



# 5వ తరగతి - తెలుగు

Name -



1. కం. అలిగిన నలుగక, యెగ్గులు
పలికిన మఱి విననియట్లు ప్రతివచనంబుల్
పలుకక బన్నము వడి యెడఁ
దలఁపక, యున్నతఁడ చూవె! ధర్మజ్ఞుఁడిలన్

I. పద్యాన్ని వినుటకు ప్లే బటన్ నొక్కండి.

తాత్పర్యం : ఎవరైనా తనను కోపగించుకుంటే తాను వాళ్ళను కోపించక, దూషిస్తే విననట్లుండి ఎదురు మాట్లాడక, అవమానపడినా చింతించకుండా ఉన్నవాడే ధర్మం తెలిసినవాడు.

II. భావాన్ని వినుటకు ప్లే బటన్ నొక్కండి.

## III అర్థాలు :-

అలిగిన = కోపించిన

అలుగక = కోపించక

ఎగ్గులు = నిందలు, తిట్లు

బన్నము = అవమానం

ఎడ = మనసు

ధర్మజ్ఞుడు = ధర్మం తెలిసినవాడు

IV. కింది పద్య వాక్యాలను వరుస క్రమంలో జరుపుతూ ఇచ్చిన బాక్స్ లలో అమర్చండి.

పలికిన మరి విననియట్లు ప్రతివచనంబుల్

అలిగిన నలుగక, యెగ్గులు

దలపక, యున్నతడ చూవె! ధర్మజ్ఞుడిలన్

పలుకక బన్నము వడి యెడ

పిల్లలూ..10/10 వచ్చాక మీ నోట్ బుక్ లో రాసుకోండి.

Designed By MAHESH MACHARLA.SGT.MPPS KOTHAPET O/C.JAGTIAL.